నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 04 మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# టిడిపి కూటమిదే అధికారం

- 25 ఎంపీ, 160 ఎమ్మెల్యే స్థానాలో విజయం మనదే
- సింహపురి గర్జనతోనే జగన్ పతనం ప్రారంభమైంది
-పది రూపాయలు ఇచ్చి 100 జగన్ లాక్కుంటున్నారు
-నెల్లూరు జిల్లాలో టిడిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి
-టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు







**నెల్లూరు (మేజర్ న్యూస్ )**జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి విజయం ఖాయమని టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ అధినత పవన్ కళ్యాణ్ తో కలిసి ఆయన శుక్రవారం రాత్రి నెల్లూరుకు విచ్చేశారు. స్థానిక దర్గామిట్ట కేవిఆర్ పెట్రోల్ బంకు సెంటర్ నుండి నర్తకి సెంటర్ వరకూ ఇరువురు నేతలు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల పురిటి గడ్డ%౫% సింహపురి గర్జనతోనే జగన్ పతనం మొదలయ్యిందని, జగన్ అరాచకాలపై మొట్ట మొదట గళమెత్తింది నెల్లూరుజిల్లానేనని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో మొత్తం 25 ఎంపీ స్థానాలు 160 ఎమ్మెల్యే స్థానాల్లో టిడిపి కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ప్రకటించారు. ప్రజలకు 10 రూపాయలు ఇచ్చి వంద రూపాయలను జగన్ లాక్కుంటున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సైకో ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపి ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా వీటిని అమలు చేస్తామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, టిడిపి అధికారంలోకి వస్తే ఏప్రిల్ నెల నుంచి వృద్ధులు వితంతువులు కు 4000 పింఛన్ పెంపును అమలు చేస్తామన్నారు.నెల్లూరు స్ఫూర్తిని రాష్ట్రం మొత్తం తీసుకుందని పేర్కొన్నారు. నెల్లూరు, చెన్నైను అనుసంధానం చేస్తూ సీటీని అభివృద్ధి చేస్తానన్నారు. నెల్లూరును అద్భుతమైన సీటీగా తీర్చిదిద్దుతామని, అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 5వేల కోట్లతో నెల్లూరులో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడితే వైసీపి ప్రభుత్వం దాన్ని చిధ్రం చేసిందన్నారు. బారా షహీద్ దర్గాను తానే అభివృద్ధి చేశానని చంద్రబాబు గుర్తు చేశారు. నారాయణ నెల్లూరులో ఏసి బస్ షెల్టర్లను ఏర్పాటు చేస్తే వైసీపి అరాచక శక్తులు వాటిని మూసివేశారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నెల్లూరు జిల్లాలో నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ తిరిగి చేపడతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రభుత్వ భవనాలకు వైస్సార్సీపీ రంగులు వేశారు........**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఇలాంటి సైకో ప్రభుత్వానికి ప్రజలు ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 1300 కోట్లను దుర్వినియోగం చేసుకొని ప్రభుత్వ భవనాలకు వైసీపీ రంగులు వేశారన్నారు. హైకోర్టు మొట్టికాయలు వేయడంతో తిరిగి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రంగులను మార్చారన్నారు. జగన్ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి ఎక్కడకక్కడ ఆగిపోయిందన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థులు పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నెల్లూరు జిల్లాలోని అన్ని స్థానాల్లో టిడిపి అభ్యర్థుల ను ఆదరించాలని విజ్ఞప్తి చేసారు. టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్



**నెల్లూరు (మేజర్ న్యూస్)** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరములు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం జిల్లా పరిధిలోని కావలి, కందుకూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, ఉదయగిరి, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో అనారోగ్యంతో మంచంపై వున్న ఓ వృద్ధుడి ఇంటి వద్దకు వెళ్లి ఓటు సేకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఓటు సేకరించారు. కావలిలో ఆర్డీవో శీనా నాయక్, కందుకూరులో సబ్ కలెక్టర్ విద్యాధరి సమక్షంలో ఓటు హక్కు సేకరించారు. జిల్లాలో ఇంటి వద్దనే ఓటు వేసేందుకు అంగీకరించిన మొత్తం 1712 మంది వికలాంగులు, వయోవృద్ధుల నుంచి ఈ ఓట్లు సేకరించనున్నారు. ఈనెల 5వ తేదీ వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుంది.

## తెలుగుదేశం పార్టీని గెలిపించండి....బిసిల ఐక్యత చాటి చెప్పండి-వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు /బుచ్చి రెడ్డి పాలెం (మేజర్ న్యూస్)** రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడం ద్వార మాత్రమే సామాజిక సమతూకం సాధ్యమని బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన రాజకీయ పార్టీ ఈ దేశంలో ఏదైనా వుందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధ్యక్షతన కోవూరు మండలం లేగుంటపాడులోని విపిఆర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన జయహో బిసి బహుజనుల సమార శంఖారావం సభకు నియోజకవర్గ వ్యాప్తంగా బలహీన వర్గాలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో

మిగతా 2లో

## ఉదయగిరి నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్ గా మారుస్తా..!

**ఉదయగిరిని పర్యాటక కేంద్రంగా రూపు దిద్దుతా..!**
**ప్రతి 50 గడపలు ఉన్న గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తా..!**
**సాగునీరుపై ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయాన్ని పండగ చేస్తా..!**
**పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమంలో వరాలిచ్చిన ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!**



**ఉదయగిరి మేజర్ న్యూస్** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి పారిశ్రామిక హబ్ గా మారుస్తానని, అదేవిధంగా ఉదయగిరి కోటను, సిద్దేశ్వరం, శ్రీ వెంగమాంబ టెంపుల్, గండిపాలెం రిజర్వాయర్ ను పర్యాటక కేంద్రంగా మార్చి ఉద్యోగాలు సృష్టిస్తానని, ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

మిగతా 2లో


# నెల్లూరు నియోజకవర్గం

## నెల్లూరు నగరంలో నేడు మాదిగల ఆత్మీయ సదస్సు



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు నెల్లూరు నగర , రూరల్ నియోజకవర్గం అభ్యర్థులకు మద్దతుగా నెల్లూరు నగరంలోని మహేశ్వరి, పరమేశ్వరి కళ్యాణ మండపంలో శనివారం ఉదయం 10:30 కి మాదిగల ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పందింటి సుబ్బయ్య మాదిగ తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ కు చట్టబద్ధతతో పాటు మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి ఆ మేరకు ఎమ్మెల్యే టికెట్లు కూడా కేటాయించారన్నారు. ఈ ఆత్మీయ సదస్సుకు పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని పిలుపునిచ్చారు

## ఎంపీ అభ్యర్థిగా కొప్పుల రాజుని గెలిపించండి...!




**నెల్లూరు (మేజర్ న్యూస్)** రానున్న ఎన్నికలో నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల రాజును ఎంపీగా గెలిపించాలని మాజీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు సుజాత రావు, పివి రమేష్ లు కోరారు. స్థానిక డిఆర్ ఉత్తమ హొటల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొప్పుల రాజు తమకి మిత్రులు సహచరులని జిల్లాకు ప్రజలకు సుపరిచితులని తెలిపారు.నెల్లూరు జిల్లాలో 40 సంవత్సరాల క్రితం కలెక్టర్ గా విధులు నిర్వహించారని వారు నెల్లూరు జిల్లాలో పేద, మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలప్రజలకు ఎంతో సేవలందించారని అనేక చట్టాలు సైతం తీసుకురావడం జరిగిందని వారు తెలియజేశారు.

## ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ-జిల్లా కలెక్టర్ హరినారాయణన్



**నెల్లూరు (మేజర్ న్యూస్)**ఎన్నికల్లో పొరపాట్లు జరగకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. బుధవారం స్థానిక డీ.కె .డబ్ల్యూ. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, వి.వి ప్యాడ్స్ నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడు లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ల కమిషనింగ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అక్కడ ఉన్న స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాల్ లను ఆయన పరిశీలించారు. అనంతరం నెల్లూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుచున్న కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్,వి.వి.ప్యాడ్స్ కమిషనింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వెంకటేశ్వరపురం వద్ద ఉన్న ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీని గెలిపించండి....బిసిల ఐక్యత చాటి చెప్పండి-వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

హాజరయ్యారు. జరగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి సంబంధించి అమలు చేయాల్సిన వ్యూహాల పై చర్చించారు. తెలుగుదేశం పార్టీ గతంలో బిసిల అభ్యున్నతికై అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల పనితీరు పై విశ్లేషించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ బిసి సంక్షేమం కోసం ఆదరణ లాంటి విన్నూత్న పథకాలు ప్రవేశపెట్టి కుల వృత్తుల వారీగా టూల్ కిట్స్ పంపిణి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ ఘనత మాజీ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబుదేనన్నారు . బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకై బిసిలకు సబ్సిడీ రుణాలు బిసి విద్యార్థుల కోసం విదేశీ విద్యా రుణాలు అందించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనన్నారు. కేవలం ఓట్ల కోసం బిసి జపం చేస్తున్న పార్టీలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. రానున్న ఎన్నికలలో బిసిలు సంఘటితమై బిసిల క్షేమం కోరే తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని ప్రశాంతి రెడ్డి సూచించారు. గ్రామ గ్రామాన తిరిగి తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకతను బిసి సోదర సోదరీమణులకు వివరించి కోవూరు నియోజకవర్గం నుంచి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేగా అభ్యర్థినైన నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి బిసిల ఐక్యత చాటి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

## ఉదయగిరి నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్ గా మారుస్తా..!

పేర్కొన్నారు.ఉదయగిరి మండలం కేంద్రంలో శుక్రవారం పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని టిడిపి మండల నాయకత్వం , పట్టణంలోనీ అరుంధతివాడ సినిమా హాల్ సెంటర్ దేవలాల గడ్డ దిలార్ బాయ్ వీధి గొల్లపాలెం కొల్లా వీధి బీసీ కాలనీ ఎస్టీ కాలనీ పూసల కాలనీలలో కాకర్ల సురేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్ కే రియాజ్ సారథ్యంలో పట్టణవాసులు కాకర్ల సురేష్ గారికి పూల వర్షం కురిపిస్తూ, భారీ ఎత్తున బాణా సంచాలు కాలుస్తూ, బ్యాండ్ మేళం మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక కాకర్ల సురేష్ వెంట నడిచారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సమస్యలతో స్వాగతం పలికిన వారికి అధికారం రాగానే సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ప్రచార రథం పై నుండి కాకర్ల సురేష్ మాట్లాడుతూ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సహకారంతో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్ గా మారుస్తానన్నారు. ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా 50 గడపలు దాటిన ప్రతి గ్రామంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సౌజన్యంతో మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు రోడ్లు డ్రైనేజీ సమస్య తీరుస్తానన్నారు. ఎన్నో తరాలుగా ఎదురు చూస్తున్న సాగు నీరు పై ప్రత్యేక దృష్టి సారించి సోమశిల మరియు వెలుగొండ ప్రాజెక్టుల నీటిని తీసుకువచ్చి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాను అన్నారు.పరిపాలన దక్షకుడైన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆయన మేధాశక్తితో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారన్నారు. ఆయన విజన్ తోనే ఎంతోమందికి ఉపాధి తో పాటు ఉద్యోగ అవకాశాలు దొరికాయి అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక మైనింగ్ మద్యం డ్రగ్స్ వ్యాపారాలు చేస్తూ వారు కోట్లు ఘటించి ప్రజలను భిక్షాధిపతులు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వానికి చమర గీతం పాడవలసిన అవసరం ఉందన్నారు. ప్రత్యర్థి రాజగోపాల్ రెడ్డి ఓటర్లను బెదిరించి ఓట్లు వేయించుకోవాలనిచూస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మేకపాటి శాంత కుమారి మండల కన్వీనర్ బయన్న గానుగ పెంట ఓబుల్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎస్ కే రియాజ్ నల్లి పోగు రాజా నల్లి పోగునరసింహ బొజ్జ నరసింహులు సయ్యద్ సందానీ బొజ్జ శ్రీనివాసులు గడ్డం వెంకటేశ్వర్లు సయ్యద్ సజిల్ ఖాదర్ భాషా సింగనపల్లి సర్దార్ షేక్ చోటాన్ షేక్ యస్థని షేక్ మహబూబ్ బాషా గాజుల బాబు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## నిరుద్యోగ సమస్య పోవాలంటే... కాంగ్రెస్ అధికారం లోకి రావాలి....

**◆సోము. అనిల్ కుమార్ రెడ్డి**





**వరికుంటపాడు (మేజర్ న్యూస్ )** నిరుద్యోగ సమస్య పోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఆయన వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపి దొడ్ల, తిమ్మారెడ్డిపల్లి, వరికుంటపాడు ఎస్సీ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సోము అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే ప్రత్యేక హెూదా వస్తుందని అన్నారు ప్రతి పేదవాడికి ఇల్లు,దున్నే వాడిదే భూమి, చట్టసభలలో మహిళలకు పురుషులకు సమానంగా అన్ని హక్కులు కల్పిస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ముందు చూపుతో దేశం కోసం చేసిన అనేక సంస్కారణలు నేటికీ ఫలితాన్ని ఇస్తున్నాయని అన్నారు.దిగవంతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలు నేటికీ కూడా మరువలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇల్ల నిర్మాణం,ఉచిత విద్య,వితంతువులకు 4000 రూపాయలు పింఛన్, వికలాంగులకు 6000 రూపాయలు పింఛను, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 400 రూపాయలు ఇవ్వటం జరుగుతుందని అన్నారు ప్రత్యేక హెూదా వస్తే కోకొల్లుగా పరిశ్రమలు వస్తాయని తెలియజేశారు. ఇందిరాగాంధీ పేదల పాలిట పెన్నిదని అన్నారు.దేశంలో నెలకొన్న అసమానతులను తొలగించేందుకు ఇందిరాగాంధీ చేసిన కృషి మరువలేని దని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు ఇంకతావు ఉండదని అన్నారు. ఇసుక,మట్టి మాఫియాలకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోరాజగోపాల్ రెడ్డి,బాలయ్య, వసీమ్ , జగదీష్ ల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి తో కలివెలపాలెం ముఖ్య నేతల భేటీ

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కలివెళపాలెం గ్రామానికి చెందిన దేవిరెడ్డి దశరథరామి రెడ్డి, పామూరు శ్రీనివాసులు రెడ్డి లు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వెడిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ నాయకులు అత్తుల్లూరు ఈశ్వరయ్య, వేడిచర్ల శ్రీనివాసులు, దాసరి వెంకట శేషయ్య, దేగా శీనయ్య, కందల శివయ్య, పువ్వాకుల శీనయ్య, ఉడతా శీనయ్య, ఎద్దల మల్లి, ఉడతా విజయ్, కాకుమూడి రవి తదితరులు పాల్గొన్నారు.



# కోవూరు నియోజకవర్గం

## సాగరంలో మేకపాటి కుటుంబీకుల ఎన్నికల ప్రచారం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని గుంత బజార్, పీర్ సాహెబ్ పేట, బిసి కాలనీలో శుక్రవారం సీనియర్ నాయకులు సద్ద రవీంద్రారెడ్డి, మేకపాటి కుటుంబీకుల ఆధ్వర్యంలో వైసిపి పార్టీ ఎన్నికల ప్రచారం చేపట్టింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ను వివరించి, ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని మరలా ఓటుతో ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి మేకపాటితోనే సాధ్యమని రవీంద్రారెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తుమ్మాటి ఆధ్వర్యంలో చేజర్ల లో ఇంటింట ప్రచారం



**చేజర్ల, మేజర్ న్యూస్:**వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చేజర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైశ్య బజార్, తూర్పు వీధి, పడమటి వీధి, దక్షిణపు వీధి ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి వైఎస్ఆర్సిపి మ్యానిఫెస్టో, బ్యాలెట్ నమూనా కరపత్రాలను ఓటర్లకు అందజేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి లను గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అన్ని వాలంటీర్ల ద్వారా సకాలంలో ఇంటికి చేరాలంటే మరల జగనన్న ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని ఆయన ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గడ్డం మాలకొండారెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, యువ నాయుకులు వంశీ కృష్ణరెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ పుల్లయ్య, రసూల్, బాలయ్య, కృష్ణారెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, పిచ్చిరెడ్డి నాయుకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో మద్యం, నగదు పట్టివేత



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలం చిన్నమాచనూరు సెంటర్లో గురువారం రాత్రి ఫ్లయింగ్ స్క్వాడ్ రాంప్రసాద్ తో కలిసి స్థానిక ఎస్సై విశ్వనాథరెడ్డి వాహనాల తనిఖీలను చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో నెల్లూరు నుంచి ఉదయగిరి కి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో 36 మద్యం బాటిల్లు 21 వేల రూపాయల నగదు తో పాటు పాటు 46 సెల్ ఫోన్లను స్వాధీనపరుచుకున్నారు. వీటికి ఎటువంటి ఆధారాలు లేనందున స్వాధీనపరుచుకున్నట్లు ఆత్మకూరు సిఐ వేణు తెలిపారు. ఈ తరుణంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని3,4,5 వార్డులలో అలాగే ఇసుక పాలెం లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశ ప్రభుత్వం మీ అందరి ప్రభుత్వం అన్నారు. గతంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన చంద్రబాబు నాయుడిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కోవూరు నియోజకవర్గ గత పారిశ్రామిక వైభవాన్ని తిరిగి తెస్తానన్నారు. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి గతంలో ఈ ప్రాంతంలో వున్నా థర్మల్ పవర్ స్టేషన్, ప్రస్తుతం శిథిలావస్థకు చేరి వున్న షుగర్ ఫ్యాక్టరీ ప్రదేశాలలో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ యిచ్చారు. మీరందరు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కోవూరు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చాక అన్ని వర్గాలను ఆదుకునే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రస్తుతం 3 వేలు వున్న వృద్ధాప్య పెన్షన్ 4000 వేలకు పెంచడం, వికలాంగులకు నెల నెలా ఆరు వేలు పెన్షన్, తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు లాంటి సమాజ స్థితిగతులను మార్చే సంక్షేమ పథకాలు అమలై పేదరికం దూరం కావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు చూడడమే లక్ష్యంగా పాలన చేసే చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మైనార్టీలకు ప్రత్యేకంగా రంజాన్ తోఫా మైనార్టీలకు సంక్షేమ పథకాలు చంద్రబాబు నాయుడు ఆన్ చేస్తారని తెలిపారు. బిసి రక్షణ చట్టం ద్వారా ఎస్సీ, ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్, కరెంటు చార్జీలు పెరగవని తెలిపారు. యువకులకు విదేశీయ విద్య, మైనార్టీలకు హాఫీజ్ యాత్ర, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే అందజేస్తామన్నారు. ఇఫ్ఫోసిస్, షుగర్ ఫ్యాక్టరీ, ఈ మూడు కలిపి ఎన్డీఏ లో కేంద్రంలో నుంచి నిధులు తెచ్చుకొని పారిశ్రామిక వాడల చేసుకోవచ్చుని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులకు నిరుద్యోగ సమస్య ఉందదన్నారు.



వార్డులో నివసిస్తున్న క్రిస్టియన్ మైనార్టీలకు అంత్యక్రియలకు స్మశానం లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారంలోకి వచ్చాక బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తానన్నారు . భగత్ సింగ్ కాలనీలో ఉన్న కాలువకు కూడిక తీయించి వాల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అరుంధతి వాడలో కమ్యూనిటీ హాల్ కట్టిస్తానని తెలిపారు. నాయకులు దోచుకున్న దానిలో కొంతైనా స్మశాన వాటిక లకు ఖర్చు చేసి ఉంటే బాగుండేదని పాపాలు తలకి పోయేవి అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఐదవ వార్డ్ ప్రజలు గుడపల్లి కాలువ తో ఇబ్బందులు పడుతున్నారని తెలిసి అధికారంలోకి వచ్చాక 600 మీటర్ల వరకు పూడిక తీయించి రివిట్మెంట్ వాల్ కట్టిస్తానని హామీ ఇచ్చారు. కామాక్షి నగర్ లో డ్రైనేజీలు, రోడ్లు వేస్తానని తెలిపారు. సైకిల్ గుర్తు పై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, సురా శ్రీనివాసులు రెడ్డి, బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య, వల్లూరు రాఘవరెడ్డి ,కౌన్సిలర్లు అందే ప్రత్యూష, లక్ష్మీకాంతమ్మ, జూగుంట కళ్యాణ్, అందే రంజిత్, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, పుట్ట ధనలక్ష్మి, పుట్ట రంగనాథం ,సుమలత, పర్వీన్, దుగ్గిశెట్టి హరినాథ్, తిరువాయి పాటి నందకుమార్, కాలేశా, శివ కుమార్, కడివేటి హరి రెడ్డి, బచ్చా బాయ్, షబ్బీర్, ఉసురుపాటి ప్రసాద్, గుత్తా శ్రీనివాసులు, నెల్లూరు దయాకర్ రెడ్డి, బాలా కుమార్, కొత్తపల్లి బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వై. ఎస్. షర్మిల బహిరంగ సభ ను జయప్రదం చేయండి

**బుచ్చిరెడ్డిపాలెం/ కోవూరు (మేజర్ న్యూస్)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పి.సి.సి. అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఐదవ తేదీ ఆదివారం సాయంత్రం మూడు గంటలకు ఎలిఫ్యాడ్లో వచ్చి షుగర్ ఫ్యాక్టరీలో దిగుతారని అక్కడ నుంచి రోడ్ మార్గాన కోవూరులోని బజార్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ నెల్లూరు అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి తెలిపారు . శుక్రవారం సాలు చింతల లో గల పినాకిని కన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అన్ని నియోజకవర్గాల నుంచి,అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు, గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన విధానాన్ని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో జరిగిన అవినీతి, అక్రమాలు గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు పోటీ చేస్తున్నారన్నారు.వారితో పోల్చుకుంటే కే రాజు ఎంతో పేదవాడని దళిత కుటుంబం కి చెందిన వారికి మధ్య పోటీ జరుగుతుందన్నారు. జిల్లాలో నాలుగు సంవత్సరాలుగా కలెక్టర్ గా పనిచేసి పేదలకు అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోవూరు నియోజకవర్గ



అసెంబ్లీ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కే. రాజు యొక్క హస్తం గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి నేత్రంబాక మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వెంకట రమణయ్య, సిపిఎం నాయకులు గోపాలయ్య, గోనే దయాకర్, చల్ల కోలుసు మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యుగంధ, కిషోర్, హజరత్ య్య, కోవూరు మండల అధ్యక్షుడు, జాన్ బాషా, ఖాదర్ మస్తాన్, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ ప్రభాకర్ ఆధ్వర్యంలో హోరెత్తిన ప్రచారం



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం శంకర్ నగరం, రేవూరు గ్రామాల్లో శుక్రవారం జిల్లా తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి ఎన్నికల ప్రచారం హోరెత్తింది కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు గుట్టపల్లి ప్రవీణ్ నాయుడు, సేవ మహేష్ నాయుడు, గడ్డం వెంకటేశ్వర్లు, తిరుపతి, నరేష్ చౌదరి, ప్రదీప్ రాకేష్, శివ, హరీష్, కార్తీక్ లోకేష్, మనోజ్, శాఖమూరి వెంకటేశ్వర్లు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ తరపున ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు పర్యవేక్షణలో మండలంలోని చిరమణ సిబివరం గుంపర్లపాడు ఏఎస్పేట తదితర గ్రామాల్లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు చిరమణ గ్రామంలో మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరి నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**CHANGE OF NAME**

I, RAYAVARAPU VENKATA SUBRAHMANYAM VARSHINEE (Old Name) resident of D.No. 4-2418, Usman Saheb Pet, Near Brahmana Seva Sangam, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **RAYAVARAPU VENKATA SUBRAMANYAM VARSHINEE D/o RAYAVARAPU VENKATESWARA RAO** (New Name)

**CHANGE OF NAME**

I, CHEVURU KALPANA (Old Name) Bearing Passport No. U2204848 resident of Flat No. 301, 4 th Floor, S S V Platinum Residencies, 10th Street,Ramji Nagar, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **ADALA KALPANA W/o CHEVURU BHARATH KUMAR REDDY** (New Name)

# రాష్ట్రంలో దుర్మార్గపుపాలన పోవాలి

**-రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం**
**-ఆత్మకూరును అన్నిరంగాల్లో అభివృద్ధిచేస్తా**
**-టిడిపి అభ్యర్థి "ఆనం"**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో దుష్టవైసిపి పాలన పోవాలని, చంద్రబాబు నాయుడు సుపరిపాలన రావాలని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుకే సాధ్యమని, రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టగల సమర్ధుడు చంద్రబాబునాయుడని, అందరూ ఆదరించి తమకు విజయం చేకూరిస్తే ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాళెం, బట్టేపాడు, నల్లపురెడ్డిపల్లి, మురుగుళ్ళ, కనుపూరుపల్లి గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అప్పారావుపాళెంలో రామనారాయణరెడ్డి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రత్యర్థులు ఆత్మకూరులో అభివృద్ధి జరగలేదంటున్నారని, 3దశాబ్దాలుగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం కుటుంబానికి అనుబంధం ఉందని, ఆనం సంజీవరెడ్డిని, ఆనం వెంకటరెడ్డిని, తనను ఆదరించారని, దాంతో 3వతరంగా తాను శాసనసభ్యుడుగా ప్రాతినిధ్యం వహించిన సమయంలో మంత్రిగా ఉంటూ ఈప్రాంత అవసరాలు, శాశ్వతప్రయోజనాలు ఆశించి వేలాదికోట్ల రూపాయలతో విద్య,వైద్యం, ఆరోగ్యం, సాగు,తాగునీరు, రోడ్లు తదితర మౌళకవసతులు, అనేక విద్యాసంస్థలు, మున్సిపాలిటీ, రెవిన్యూడివిజన్ కార్యాలయం, సబ్‌కోర్టు తదితరాలను సాధించానని, ఆత్మకూరు మెట్టప్రాంతం, వెనుకడిన ప్రాంతంఅని, వెనుకబాటుతనం తప్పించాలన్న ఆలోచనతో నాడు అభివృద్ధి కార్యక్రమాలు సాధించానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులో అభివృద్ధిని పరుగులు తీయించానని ఆనం వెల్లడించారు. ఆత్మకూరుకు ఒక్క పరిశ్రమ రాగా నారంపేటవద్ద ఏర్పాటవుతుందని, ఉద్యోగాలు లభిస్తాయని అందరూ ఆశలు పెట్టుకోగా తనకు తెలియకుండా నాటి పరిశ్రమలు మంత్రి ఆత్మకూరుకు తీసుకెళ్ళారన్న అపవాదుతో ఆపరిశ్రమను బద్వేలు ప్రాంతానికి తరలించారని, దాంతో ఇక్కడ అందరి ఆశలు అడియాశలయ్యాయని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అత్యంత సౌమ్యుడు, ప్రజాసేవాపరాయణుడు అని, ఆయనను ఎంపిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వాలు ఏర్పడడం ఖాయమైనందున ఇరువురం ఆత్మకూరు శాశ్వత అభివృద్ధికి కృషి చేస్తామని, ఇప్పటికే ఈనియోజకవర్గంలో రెండు జాతీయరహదారులున్నాయని, మరొకటి ఏర్పాటుకానుందని, గతంలో తనవంతుగా కృషిచేసిన నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గంకు వైసిపి ప్రభుత్వం తనవాటా నిధులు ఇవ్వనందున ఈదపా ఇరువురం పూర్తిచేయిస్తామని, జాతీయరహదారులు, రైల్వేలైన్ ఏర్పాటైతే ఎలాగో సోమశిల జలాశయం ఉన్నందున నీటివసతి ఉంటుందని, దగదర్తివద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం జరగనుందని, దాంతో ఆత్మకూరుకు పరిశ్రమలు అధికంగా తేగలమని ఆనం వెల్లడించారు. రాష్ట్రంలో దోపిడీలు,దౌర్జన్యాలు,మాఫియాల పాలన సాగుతుందని, ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని, అందరూ ఆదరించి, ఆశీర్వదించి తెలుగుదేశంకు ఓట్లేసి విజయం చేకూర్చి మరోదపా సేవచేసే అవకాశం కల్పించాలని రామనారాయణరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు,తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు,కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు,కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, తూమాటి శశిధర్‌రెడ్డి, పెంచలనాయుడు, జనార్ధన్‌నాయుడు, మద్దినేని నారాయణ,దోర్నాదుల సురేష్‌బాబు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, తోట సుబ్బారావు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# నిరాశతోనే ప్రత్యర్థి వ్యక్తిగత విమర్శలు

**-జగనన్న సంక్షేమం ప్రజలకు ప్రయోజనం**
**ఆత్మకూరును అభివృద్ధిచేస్తా-ఎమ్మెల్యే మేకపాటి**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నిరాశతోనే తమ ప్రత్యర్థి తమపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, అయినా ప్రజలు నమ్మబోరని, జగనన్న సంక్షేమఫలాలు ప్రజలందరికీ అత్యంత ప్రయోజనం కల్పించాయని, తాను విజయం సాధించాక నియోజకవర్గంను పూర్తిస్థాయిలో అనూహ్యంగా అభివృద్ధి చేస్తానని ఆత్మకూరు ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలు తమవెంట రానందున ప్రత్యేర్థి వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు మండలం రావులకొల్లు, చెర్లోయడవల్లి, నారంపేట, నాగులపాడు, జంగాలపల్లి, అశ్వనీపురం, నువ్వురుపాడు, దేపూరు, బండారుపల్లి గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల వైసిపి నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలుకగా మహిళలు మంగళహారతులిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు అందించిన సంక్షేమపథకాలు, ప్రస్థుత మ్యానిఫెస్టోను వివరించారు. సోమశిల హైలెవల్‌కెనాల్, నడికుడి రైల్వేలైన్ అభివృద్ధి పనులగురించి చర్చిస్తూ ప్రజలకు వివరిస్తున్నామని, టిడిపి అభ్యర్థి రామనారాయణరెడ్డి ఇలాంటి వాటిని మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. జిల్లా పాలనాధికారిపై కూడా ఏకవచనసంబోధనతో విమర్శలు చేశారని ఆయన పేర్కొన్నారు. హైలెవల్‌కెనాల్ పనులు ప్రారంభమైనప్పటినుండి 9సంవత్సరాలు నియోజకవర్గానికి ప్రతినిధిగా వ్యవహరించిన ఆనం హయాంలో పనులు జరగలేదని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక రెండవవిడత పనులు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. ఆయన ఇటీవల కాలంలో ఆత్మకూరులో పర్యటించనందున ఎక్కడ ఏమి అభివృద్ధి జరిగిందో తెలియదని మేకపాటి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో శాశ్వత అభివృద్ధి వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిందని, సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్‌క్లినిక్‌లు ద్వారా గ్రామస్థాయిలోనే పాలన అందిస్తున్నామని, వాలెంటీర్లద్వారా ఇంటివద్దకే సేవలందించామని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రిగా రామనారాయణరెడ్డి రాష్ట్ర విభజనను వ్యతిరేకించలేదని విమర్శించారు. జగనన్న ప్రభుత్వం చెప్పింది చేసి తీరుతుందని, ప్రతి కుటుంబంలో సంతోషం నిలిపారని ఆయన పేర్కొంటూ ఆత్మకూరు నియోజకవర్గంలో ప్యాకేజిలతో అనేకమందిని ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు నమ్మడం లేదని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలంతా ఆలోచించి వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓట్లేసి విజయం చేకూర్చాలని మేకపాటి కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండల జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, వైసిపి నాయకులు కోదండరామిరెడ్డి, సోమవరపు వెంకటరమణరెడ్డి, సానా వేణుగోపాల్‌రెడ్డి,గడ్డం శ్రీనివాసులురెడ్డి, రఘురామిరెడ్డి, సుబ్బారెడ్డి, జితేంద్రనాగ్‌రెడ్డి, రాజేంద్రనాయుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిని ఆదరించండి ఆనం వేమిరెడ్లను గెలిపించండి



**సంగం మేజర్ న్యూస్** మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు టిడిపి ఎంపీగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను సైకిలు గుర్తుపై అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి జిల్లా నేత కె కరుణాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాకు విజయలక్ష్మిలు పేర్కొన్నారు శుక్రవారం సంఘం తిరుమల తుప్ప ఎస్టీ కాలనీలో టిడిపి కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆనం రామనారాయణరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అనంతరం కాపు విజయలక్ష్మి మాట్లాడుతూ అటు కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు లను గెలిపించుకుంటే రాష్ట్రం తో పాటు జిల్లా మన ఆత్మకూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అందుకే టిడిపిని గెలిపించి ఆరు సూత్రాల పథకాలను అందుకోవాలని ప్రజలకు ఇంటింటి కరపత్రాలు పంపిణీ చేస్తూ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో శేషయ్య గంగిశెట్టి సత్యనారాయణ నూతల పార్టీ శ్రీనివాసులు నాయుడు టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆత్మకూరు నియోజకవర్గం

## పేరారెడ్డిపల్లిలో ఆనంకైవల్యారెడ్డి ముమ్మర ఎన్నికల ప్రచారం

**-విశేషప్రజాస్పందన**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి బిసికాలనీలో నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె, తెలుగుదేశం నాయకురాలు ఆనం లీలాకైవల్యారెడ్డి ముమ్మరంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆమె ఇంటింటికెళ్ళి కలిసి కరపత్రాలు అందజేసి ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి ఆనం రామనారాయణరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. ఆమె మహిళలతో నిర్వహించిన ఈప్రచారానికి ప్రజలనుండి విశేషస్పందన లభించింది. అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, ఆత్మకూరు అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి, సేవాప్రదాత, అత్యంత సౌమ్యుడు తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్‌గుర్తుకు ఓట్లేసి విజయం చేకూర్చి గతంలోలాగా అభివృద్ధి,సేవలందించే అవకాశం కల్పించాలని కైవల్యారెడ్డి ఓటర్లను కోరారు. గత పదేళ్ళుగా అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు మళ్ళీ అభివృద్ధి సాధించాలంటే నాన్నను అందరూ ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూర్చాలని కైవల్యారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్‌లు కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులునాయుడు, తెలుగుదేశం నాయకులు చిట్టమూరు సుబ్బారెడ్డి, చెరుకూరు ప్రసాద్‌నాయుడు, మాదాల మస్తాన్‌నాయుడు, కోటకొండ వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## . ప్రజాప్రయోజనకరంగా తెలుగుదేశం మ్యానిఫెస్టో -టిడిపి యువనేత "వీరపురెడ్డి"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు విడుదల చేసిన టిడిపి మ్యానిపెస్టో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు అత్యంత ప్రయోజనం కల్గించనుందని, అందరికి ఆశలు, ఆకాంక్షలకనుగుణంగా తమ పార్టీ మ్యానిఫెస్టో ఉందని ఆత్మకూరు పట్టణ టిడిపి యువనేత వీరపురెడ్డి సుదర్శనరెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం పట్టణంలోని ఆరవవార్డు పరిధిలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సుదర్శనరెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించేలా, అన్ని ప్రాంతాల అభివృద్ధిచెందేలా పాలన సాగించారని, రానున్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు చేయనున్న మేలు, ప్రయోజనం గురించి వివరిస్తూ మ్యానిఫెస్టో రూపొందించి విడుదల చేశారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయినవెంటనే మెగా డిఎస్‌సిపై తొలిసంతకం చయనున్నారని, వృద్ధాప్య పెన్షన్ 4వేలరూపాయలకు పెంచి ఇళ్ళ వద్దనే చెల్లించేలా నిర్ణయించారని, దివ్యాంగుల పెన్షన్ 6వేలకుపెంచేలా, 18నుండి49సంవత్సరాల మహిళలకు నెలకు 1500రూపాయలు చెల్లించేలా, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా చంద్రబాబునాయుడు మ్యానిఫెస్టో అమలుచేశారని, దాంతో అన్నివర్గాల ప్రజలు మరింతగా ప్రయోజనం పొందగలరని ,టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించాలని సుదర్శనరెడ్డి కోరారు. ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని, నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే మ్యానిఫెస్టో ప్రయోజనాలతోపాటు ఆత్మకూరు నియోజకవర్గం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందగలదని వీరపురెడ్డి పేర్కొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## సైకిల్ గుర్తుపై ఓటెయ్యండి తన భర్త కాకర్ల సురేష్ ను గెలిపించండి



**జలదంకి,మేజర్ న్యూస్ :-**జలదంకి మండలం చామాదల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని ప్రార్థించారు. పల్లె వాసులు కాకర్ల ప్రవీణ గారికి ఘన స్వాగతం పలికారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగు దేశాన్ని గెలిపిస్తామని అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మునగాల తిరుమలరెడ్డి, ఉప్పుటూరి సుధీర్ బాబు, పచ్చ మనీషా చౌదరి, టిడిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ని ఆదరించండి




**జలదంకి, మేజర్ న్యూస్ :-** జలదంకి మండలంలోని కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి వైఎస్ఆర్సిపి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని, ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేరెడ్డి మస్తాన్ రెడ్డి,బీజ్జం ఉదయ్ భాస్కర్ రెడ్డి, గునుపాటి రమేష్ రెడ్డి, జ్యోతి రామచంద్రరావు ఆవుల రాఘవరెడ్డి, లోకి రెడ్డి పట్టాభిరాగిరెడ్డి,బొట్టా మాల కొండయ్య, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## శిక్షణ తరగతులను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్

**ఉదయగిరి మేజర్ న్యూస్.**స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పీవో, ఏపీవోలకు జరుగుతున్న శిక్షణ తరగతులను శుక్రవారం అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసి న్హా పరిశీలించారు. అలాగే బీసీ బాలికల వసతిగృహంలో జరుగుతున్న వీవీఎంల కమీషనింగ్ కార్యక్రమాన్ని పరిశీలిం చడంతోపాటు ఆర్వో కార్యాలయాన్ని సందర్శించి అధికారులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్వో రాజారమేష్ ప్రేమ్ కుమార్, ఏఆర్వో నెహ్రూబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి జగన్.



**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్ ఆధ్వర్యంలో పట్టణంలో కోళ్ల వీధి ఆవులు వీధి బాలాజీ నగర్ లోవైసిపి ఇంటింటి ప్రచారం జోరందుకుంది లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో టింకర్ బాబు గడియాల్ ఎసదాని సుభాని రఫీ పెంచలయ్య ఉప్పుటూరు శీను తదితరులు పాల్గొన్నారు

# ఎటు చూసినా జన జాతర కాకర్ల సురేష్ ప్రచారం



**వింజమూరు మేజర్ న్యూస్**తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రచారం అంతా జన జాతరగా మారుతుంది ఎక్కడ చూసినా తిరునాళ్ల వాతావరణం దైవ జాతరకు జనం ఏ విధంగా వస్తున్నారో అదే విధంగా జాతరను తలపిస్తూ జనం హాజరవుతూ కాకర్ల సురేష్ ను ఆశీర్వదిస్తున్నారు ఏ గ్రామానికి వెళ్లిన ఎక్కడికి వెళ్లినా పూలజల్లు మంగళహారతులు ఆయనకు విశేషంగా అందిస్తున్నారు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సూపర్ ఆరు పథకాలు విరివిగా ప్రచారం చేస్తూ ప్రజల్లోకి అందిస్తున్నారు మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీ పై ఉంటుందని అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం నిరుద్యోగ భృతి ఇవ్వడం ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం తదితర అవకాశాలు తన మేనిఫెస్టోలో పెంపొందించడం జరిగిందని ప్రజలకు ప్రచారం చేస్తున్నారు

## కాకర్ల సురేష్ ను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించండి



**వరికుంటపాడు మేజర్ న్యూస్** వరికుంటపాడు మండలం వి రువురు గ్రామపంచాయతీ లో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని ప్రార్థించారు.ు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్,మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, క్లస్టర్ ఇంఛార్జి పోక మహేశ్వరరావు తెలుగు యువత అధ్యకుడు ముజ్జే లక్ష్మీనారాయణ , పేరం సుధాకర్ రెడ్డి, ఆంద్రా బాల గురువారెడ్డి కాకర్ల మహేశ్వరరావు , దేవినేని ప్రసాద్, మానం కొండలరావు, నూతలపాటి బాలయ్య,వెంకటనారాయణ తాతపూడి లభాను , పరుచూరి చలం, నాదెండ్ల రాజేంద్ర , పుల్లయ్య ఆరోను, ఆరికొండ వెంకటరత్నం ,మాలకొండ రాయుడు, రత్తయ్య, గుంటుపల్లి శ్రీనివాసుల నాయుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోనే మేలు



**వరికుంటపాడు మేజర్ న్యూస్** రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పరిపాలన సాగించారని, మళ్లీ వైఎస్సార్సీపీ అధికారంలోకొస్తే పేదలకు మేలు చేకూరుతుందని ఉదయగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా వరికుంటపాడు మండల కేంద్రమైన తోటల చెరువుపల్లి, కొండయ్య పాలెం, క్రిష్ణ%శీ%పల్లి,విరువూరు,మహ్మద పురం, గొల్లపల్లి, యర్రంరెడ్డి పల్లి,ఇసుకపల్లి,నల్ల పోతుల వారి పల్లి గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం మండల వైసీపీ నాయకులు నిర్వహించారు ఈ ప్రచారానికి ముఖ్య అతిథగా ఉదయగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారుఈ ప్రచారంలో ఆయా గ్రామ వైసిపి నాయకులు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతూ హారతులిచ్చారు ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కావాలా, కేవలం బూటకపు మాటలతో గద్దెనెక్కి కోట్లు దోచుకున్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కావాలో ప్రజలే తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందిన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, ఉదయగిరి మాజీ మార్కెట్ చైర్మన్ షేక్ అల్ అహ్మద్, సొసైటీ అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు సచివాలయ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి ,మాజీ సొసైటీ డైరెక్టర్ దాసరి ఓబయ్య, తోటల చెరువు పల్లి సర్పంచ్ మౌలాలి, వైసీపీ నాయకులు ఎల్ఐసి నారాయణ, బొల్లా మురళి, ముల్లంగి శ్రీను, నారాయణ, జాజం వెంకటేశ్వర్లు,ముడియాల మురళీకృష్ణ రెడ్డి, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, మానం మస్తానయ్య భాస్కరు, చెంచు రెడ్డి, శివారెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమాన తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీపరుడు నిస్వార్ధ జీవి కాంగ్రెస్ పార్టీ ఎంపీఅభ్యర్థి కొప్పోలు రాజును గెలిపించండి



**వింజమూరు మేజర్ న్యూస్** నిజాయితీపరుడు నిస్వార్థ జీవి అయిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజుని హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మాజీ ఐఏఎస్ అధికారిని సుజాత రావు కోరారు. వింజమూరు పట్టణంలోని రాయల్ ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో నిరక్షరాస్యతను రూపుమాపడానికి రాజు కలెక్టర్ గా ఉన్నప్పుడు ఎంతో కృషి చేశారని అలాగే సారా తాగి సంసారాలు నాశనం అవుతున్న తరుణంలో కొప్పోలు రాజు సారా ఉద్యమానికి తెర లేపారన్నారు. ఎంతో దూర దృష్టితో ప్రజల కోసం పనిచేసిన ఐఏఎస్ అధికారులలో రాజు ఒకరిని ఆమె కొనియాడారు. అటువంటి వ్యక్తిని పార్టీలకతీతంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు.కొప్పుల రాజును హస్తము గుర్తుపై మేధావులు విద్యావంతులు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దోజి రావు మోరా పెద్దన్న నీచు బాలయ్య ఏసు తదితరులు ఉన్నారు.

## మేకపాటి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు: ఉదయగిరి మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి , జడ్పిటిసి శ్రీనివాసులు రెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిపై ఆనం వెంకటరమణారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని వైసీపీ నాయకులు సీఎం ఓబుల్ రెడ్డి,%జుః% జడ్పిటిసి శ్రీనివాసులు రెడ్డి గారు తెలిపారు. శుక్రవారం దుర్గం పల్లి గ్రామంలోఇంటి ఇంటి ప్రచారం లో భాగముగా వారు మాట్లాడారు. జగనన్న సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలన్నారు. టిడిపికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు.గతం కంటే మిన్నగా వైసీపీ మేనిఫెస్టో ఉందని రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.మోడల్ ఈవీఎం లతో రాజగోపాల్ రెడ్డి గారికి ఎలా ఓటు వెయ్యాలో అవగాహనా కలిపించారుకార్యక్రమంలో ఇషా కు బాలు చిన్న బాల శీను శివమణి బాల తదితరులు పాల్గొన్నారు

## ఉదయగిరి టిడిపి, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారాన్ని జయప్రదం చేయండి.. టిడిపి నేత చేవూరు జనార్ధన్ రెడ్డి..

**జలదంకి, మేజర్ న్యూస్ :-** ఉదయగిరి నియోజకవర్గ టిడిపి బిజెపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ జలదంకి మండలంలో నిర్వహించనున్న ఎన్నికల ప్రచారాన్ని జయప్రదం చేయాలని మండల టిడిపి నేత చేవూరు జనార్ధన్ రెడ్డి కోరారు. శనివారం ఉదయం 8 గంటలకు జలదంకి మండలం గోపన్నపాలెం నుండి మొదలై టెంకవారి పాలెం, నెహ్రూ నగర్ కాలనీ, కర్మోరివారిపాలెం, అప్పారావు తోట, కమ్మపాళెం, కమ్మవారిపాలెం, చామదల గ్రామాల ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారానికి జలదంకి మండలం ప్రజలు, తెలుగు దేశం పార్టీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని చేవూరు జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు..

## కొండాపురం మండలంలో వైసీపీకి బిగ్ షాక్..!



**వింజమూరు మేజర్ న్యూస్**కొండాపురం మండలం లో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. చింతల దేవి గ్రామానికి చెందిన 100 కుటుంబాలు వైసీపీను వీడి టిడిపి పార్టీలో చేరారు మద్దినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అశోక్ బాబు సోదరుడు అరవింద్. మండల కన్వీనర్ ఎం ఓంకారం సూచనలు మేరకు జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరు వెంకటాద్రి పోలినేని రమేష్ ల ఆధ్వర్యంలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ సురేష్ తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు.

# కావలి నియోజకవర్గం

## కప్పరాళ్ళతిప్ప నుండి 40 వైసీపీ కుటుంబాలు టీడీపీ లో చేరిక.



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగగేశ్వరరావు అధ్యక్షతన మనోహర్, క్రాంతి,ఎస్కేల్, దావీదు, రవి, తిరుమలేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 40 కుటుంబాల వారు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బోగోలు మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు... బోగోలు మండల చరిత్రలో కనీ విని ఎరుగని రికార్డు మెజారిటీ టీడీపీ సాధించబోతుందనేది స్పష్టంగా కనిపిస్తుంది.. వరుస చేరికలతో బోగోలు తెలుగు తమ్ముళ్లలో జోష్ కనిపిస్తుంది.

## నాగులవరం వైసీపీ పార్టీ నాయకులు టీడీపీ లో చేరిక



**బోగోలు మేజర్ న్యూస్:**- బోగోలు మండలం నాగులవరం పంచాయతీకి చెందిన వైసిపి పార్టీ సానుభూతి పరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.కావలి టీడీపీ కార్యాలయంలో నాగులవారం పంచాయతీ వాసి కాంద్ర సతీష్ నాయడు, కాంద్రా రఘురామ నాయుడు, రమేష్ రెడ్డి, భాస్కర్ యాదవ్,ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి మెంబర్ నందిపాటి భాస్కర్, వైసీపీ మెంబర్ మేరంగి నాగరాజు, మేరింగి వైసిపి కార్యకర్తలు మురళి, పాజర్ల ప్రేమ కుమార్ వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎనీఏ కూటమి కావలి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాయితీపరుడు పొదలకూరి కళ్యాణ్ ను గెలిపించండి




**కావలి (మేజర్ న్యూస్)** నిజాయితీపరుడు నిస్వార్థ జీవి అయిన కాంగ్రెస్ పార్టీకావలి అసెంబ్లీ అభ్యర్థి పొదాలకూరి కళ్యాణ్ ని హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మాజీ ఐఏఎస్ అధికారిని సుజాత రావు కోరారు.కావలి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో నిరక్షరాస్యతను రూపుమాపడానికి రాజు కలెక్టర్ గా ఉన్నప్పుడు ఎంతో కృషి చేశారని అలాగే సారా తాగి సంసారాలు నాశనం అవుతున్న తరుణంలో కొప్పు లు రాజు సారా ఉద్యమానికి తెర లేపారన్నారు. ఎంతో దూర దృష్టితో ప్రజల కోసం పనిచేసిన ఐఏఎస్ అధికారులలో రాజు ఒకరిని ఆమె కొనియాడారు. అంతే కాకుండా వెనుక బడిన వర్గాల కు చెందిన కళ్యాణ్ ని కావలి నియోజకవర్గం లో పార్టీలకతీతంగా గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, నిరుద్యోగ నిర్మూలన చట్టం, ఉపాధి హామీ చట్టం, నిరుపేదల రక్షణ కోసం ఆహార భద్రత చట్టం, ఆదివాసీ ప్రయోజనాలకు అటవీ హక్కుల చట్టాలు రూపొందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పథకాలు అందాలంటే....కాంగ్రెస్ అధికారంలోకి రావాలి.....



**కావలి (మేజర్ న్యూస్ )** నిజమైన నిరు పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని అప్పుడే న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కావలి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కావలి రూరల్ మండలం లోని కొత్త సత్రం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కడి ప్రజలు కళ్యాణ్ కి ఘనంగా స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. జై కాంగ్రెస్ అంటూ, జై కళ్యాణ్ అంటూ నినాదాలు వేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరి కళ్యాణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే తొలి సంతకం ప్రత్యేక హోదా పైనే ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చినట్లయితే మహిళా న్యాయం ద్వారా ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు ఆదాయం వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.అదేవిధంగా యువతకు ఉద్యోగ అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలనకు ఉపాధి హామీ చట్టం నిరుపేద రక్షణ కోసం ఆహార భద్రత చట్టం ఆదివాసి ప్రయోజనాలకు ఆటవిక హక్కుల చట్టం భూసేకరణ పునరావాసాల్లో న్యాయమైన పరిహారం పరిష్కారాల చట్టాన్ని తీసుకొస్తామన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# వైసీపీకి గుబులు పుట్టిస్తున్న కావ్య జోరు.

**అల్లూరు మండలం నుండి 30 కుటుంబాలు వైసీపీ ని వీడి టీడీపీ లో చేరిక.**

**చేరికలతో స్పీడ్ పెంచిన కావ్య క్రిష్ణారెడ్డి**

**గతానికి భిన్నంగా చేరికల పై ప్రత్యేక దృష్టి పెట్టడం పై వైసిపి శిబిరంలో మొదలైన వణుకు.**

**అల్లూరు లో భారీ మెజారిటీకి కృషి చేస్తున్న బీద సోదరులు**



**అల్లూరు మేజర్ న్యూస్:**-నియోజకవర్గంలో వైసీపీ కి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది.రెండు సార్లు వరుస ఎమ్మెల్యే, ఆ పార్టీ అధికారంలో ఉన్న చోట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి స్పీడ్, ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తోంది. వరుస చేరికలతో ప్రత్యర్థి వైసీపీ కి గుండెల్లో దడ పుట్టిస్తున్నారు. అధికార పార్టీకి కంచుకోటలా ఉండే ప్రాంతాల్లో, వైసీపీ కీలక నాయకుల్ని కూడా పార్టీలో చేర్చుకుని ఒక్కసారిగా కావలి రాజకీయ ముఖ చిత్రం మార్చేసారు. చేరికల్లో భారీ స్పీడ్ పెంచారు. గతానికి భిన్నంగా టిడిపి పార్టీలో చేరికల పై దృష్టి పెట్టడంతో వైసీపీ శిబిరంలో వణుకు మొదలైంది.అల్లూరు మండలంలో భారీ మెజారిటీ తీసుకురావడానికి బీద సోదరులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.శుక్రవారం అల్లూరులో కాసల మధు, కాసల గోపాలయ్య, తదితర 15 కుటుంబాలు, గండవరపు శీనయ్య (మేస్త్రి శీనయ్య), మరో 11 కుటుంబాలు, ఏలూరు చిన్నయ్య, మరో రెండు కుటుంబాలు, కుమ్మరగుంట శీనయ్య, తదితర రెండు కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో అల్లూరు లో జరిగిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి వారిని తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, జగన్ రెడ్డి చేసిన మోసాన్ని సొంత పార్టీ కార్యకర్తలు కూడా ఛీదరించుకుంటున్నారని క్రిష్ణారెడ్డి అన్నారు. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ గత ఐదు ఏళ్ల ఎమ్మెల్యే పాలనలో కావలి నియోజకవర్గం 25 సంవత్సరాలు వెనక్కి వెళ్ళటం జరిగిందని విమర్శించారు. ప్రజలకు అవసరమైన కనీస పనులు కూడా ఎమ్మెల్యేతో చేయించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఆయన మంచితనం చూసి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# ప్రమాద బాధితుడికి కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ దాతృత్వం...

**తన సొంత వాహనంలో ప్రమాద బాధితుడిని హాస్పిటల్ కి చేర్చిన కావలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి..**



**కావలి (మేజర్ న్యూస్ )**కావలి సమీపంలోని మద్దూరుపాడు వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదం చోటు చేసుకోగా అటుగా వెళుతున్న కావలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడికి నేనున్నానంటూ ఆపన హస్తం అందించి ఆయన వెళ్తున్న కారులో బాధితుడుని చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. బాధితుడకు తలకు గాయం కావడంతో తమ కార్యకర్తలు ఫస్ట్ ఎయిడ్ చికిత్స నిర్వహించి తరలించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స అవసరమైతే తాము అండగా ఉంటామని చెప్పారు.

## కావలి పాతూరు లో మాజీ ఎమ్మెల్యే వంటేరు ప్రచారం.

**వంటేరు కు బ్రహ్మరథం పట్టిన పట్టిన పాతూరు వాసులు.**

**వేమిరెడ్డి, కావ్య గెలుపు ఖరారు చేసిన పాతూరు వాసులు.**






**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం సాయంత్రం కావలి పట్టణం పాతూరు లో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కావలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేస్తున్న దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గెలుపు కొరకు కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు, వంటేరు మాట్లాడుతూ ,సేవా భావం కలిగిన మంచి వ్యక్తులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించవలసినదిగా గడప గడపకు వెళ్లి ప్రజలను అభ్యర్థించారు. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నెల్లూరు జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు గుడ్లపల్లి భరత్ కుమార్, బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, నెల్లూరు జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు పునూరు మాధవి రెడ్డి, సవీంద్ర, నంద కిరణ్, బిజెపి,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.అదేవిధంగా కావలి పట్టణం పాతూరు 5 వార్డు టిడిపి అధ్యక్షులు చిలకపాటి శ్రీనివాసులు, వాకా శ్రీనివాసులు రెడ్డి, రైతు నాయకులు రామిరెడ్డి, మద్దూరి వెంకట శేషయ్య, మద్దూరి వెంకట కృష్ణ, అగులూరి రఘురామిరెడ్డి, వెలమూరి రమణా రెడ్డి,కొర్రపాటి రవీంద్రా రెడ్డి, జనిగర్ల మనోహర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మామ విజయం కోసం ఎన్నికల ప్రచారంలో కోడలు మహిమ.



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలోని 20వ వార్డులో వార్డు ఇన్ ఛార్జ్ బోగిరి విన్సెంట్, వారి సతీమణి స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం ఓటర్లను అభ్యర్థిస్తూ ఎమ్మెల్యే కోడలు మహిమ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం అందరినీ ఆకర్షించింది. ఇంటింటికీ తిరిగి ఈ ఐదేళ్ళకాలంలో కావలి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, సామాన్యుల సంక్షేమ ప్రభుత్వాన్ని మరలా తెచ్చుకోవాలని ఎమ్మెల్యేగా ప్రతాప్ కుమార్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపిస్తే కావలికి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు లభించడం వలన సమగ్ర అభివృద్ధి సాధ్యమంటూ ప్రతిఒక్కరికీ వివరిస్తూ ముఖ్యంగా మహిళల నోటివెంట జై కొట్టించుకుంటూ సాగిస్తున్న ప్రచారం అటు యువతను కూడా ఆకర్షించడం విశేషం.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## కోట వెంకట్ ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి కి ప్రచారం జోరు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ రోజురోజుకు ప్రచారాలలో ఊపొందుకుంది శుక్రవారం ఉదయం కోట వెంకట్ ఆధ్వర్యంలో 27 ,28 వార్డుల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే ప్రతి గృహానికి వెళ్లి పసుపులేటి సుధాకర్ ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కోట వెంకట్ మాట్లాడుతూ, కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పసుపులేటి సుధాకర్ ని గెలిపించాలని, ఇప్పటికే పీఎస్ఆర్ ట్రస్ట్ స్థాపించి కావలి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ఆర్థిక సహాయం మరియు వైద్యశాలలో అనారోగ్యంగా ఉన్న వారి కోసం ఎంతో ఖర్చు చేశారని ,ఇంకా కావలి నియోజకవర్గం నుంచి గెలిపిస్తే ఎంతో అభివృద్ధి చెందుతుంది అని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ తో పాటు పిఎస్ఆర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవరం వైసీపీ పార్టీ నాయకులు టీడీపీ లో చేరిక



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం నాగులవరం పంచాయతీకి చెందిన వైసిపి పార్టీ సానుభూతి పరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.కావలి టీడీపీ కార్యాలయంలో నాగులవారం పంచాయతీ వాసి కాంద్ర సతీష్ నాయడు, కాంద్రా రఘురామ నాయుడు, రమేష్ రెడ్డి, భాస్కర్ యాదవ్,ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి మెంబర్ నందిపాటి భాస్కర్, వైసీపీ మెంబర్ మేరంగి నాగరాజు, మేరింగి వైసిపి కార్యకర్తలు మురళి, పాజర్ల ప్రేమ కుమార్ వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎనీఏ కూటమి కావలి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో,ఎస్బిఐ కియోస్క్ ల వద్ద పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు



**పొదలకూరు మేజర్ న్యూస్..**పొదలకూరు మండలంలో పింఛన్ కోసం వయోవృద్ధులు పడిగాపులు పడుతున్నారు.ఏప్రిల్ నెలకు సంబంధించిన సామాజిక భద్రతా పింఛన్ల మొత్తాన్ని మే ఒకటవ తేదీన లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు జమ అయినది. అయితే ఇక్కడే పెన్షన్ దారులకు సమస్య మొదలవుతోంది. కొందరి బ్యాంకు ఖాతాలు యాక్టివ్ ఉండగా, మరికొందరికి ఇన్యాక్టివ్లో ఉన్నాయి. ఈ ఖాతాల్లో పింఛను సొమ్ము జమకాదు. ఆ మొత్తం జమకాని విషయం తెలుసుకోవడానికి ఐదవతేదీ పడు తుంది. ఆ తర్వాత సచివాలయ రెగ్యులర్ ఉద్యోగులు ఫించను నగదును అందజేస్తారు. ఈసారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తుండటంతో పింఛనుదారులకు ఇబ్బందులకు తప్పేలా లేవు. కాగా, బ్యాంకు ఖాతాలేని పింఛనుదారులకు, దివ్యాంగులకు, కదల్లేని స్థితిలో ఉన్న పింఛన్దారులకు ఇళ్ల వద్దనే సచివాలయ రెగ్యులర్ సిబ్బంది మే 1వ తేదీ ఉదయం నుంచే పంపిణీ చేశారు.

# ఎస్సీ కాలనీలో ఫ్యాన్ జోరు.... యువత హుషారు.

## ఇంటింటి ప్రచారంలో విశేష స్పందన.



**ముత్తుకూరు మే 3 (మేజర్ న్యూస్)** ఎన్నికల ప్రచారంలో గ్రామీణ ప్రాంతాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జోరుగా ఉంది. మండలంలోనిడమ్మాయి పాలెం గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో శుక్రవారం సాయంత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు.పార్టీ సీనియర్ నాయకులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, దళిత నాయకులు పాముల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం సాగింది. ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేశారు. ఈ ప్రచారంలో పెద్ద ఎత్తునయువతపాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసిమంత్రి కాకాణిని గెలిపించాలని నాయకులు కోరారు. ఈసందర్భంగా గ్రామంలో విశేషస్పందన లభించింది. ముఖ్యంగా మహిళలు ఆదరణ చూపారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు మురళీకృష్ణ, సుధాకర్, రామయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాన్నగారు అత్యంత భారీ మెజారిటీతో గెలుస్తారనే విశ్వాసం నాకుంది : కాకాని పూజిత



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం నరుకూరు పంచాయతీ పరిధిలో సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజిత వైసీపీ మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ తో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి కాకాని గోవర్ధన్ రెడ్డికి ఓటు వేయమని అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ పరిధిలో రోడ్లు, డ్రైన్లు, సాగునీరు, త్రాగునీరుఇలా అన్ని రకాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన కాకాని గోవర్ధన్ రెడ్డిని మరలా గెలిపించాలని అన్నారు. మంచి చేసే క్రమంలో కొన్ని ఇబ్బందులు కూడా ఎదురవుతాయని వాటన్నిటిని అధిగమించి ప్రతి సమస్యను పరిష్కరించిన గొప్ప నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. అసంపూర్తిగా ఉన్న ప్రతి సమస్యను అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంటికొచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించడమే తప్ప పార్టీలు కులాలు చూసే వ్యక్తి కాకాని గోవర్ధన్ రెడ్డి కాదని ఆమె అన్నారు. మంచి చేసే నాయకుడిని మరలా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, ఆకుల మధు, ఎచ్చెర్ల శ్రీనివాసులు, ఆకుల నవీన్ ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈ ఒక్కసారి మా నాన్నను గెలిపించండి : సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**తోడుపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామపంచాయతి పరిధిలో సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పార్టీ మారకుండా సర్వేపల్లి నియోజకవర్గాన్నే నమ్ముకుని రాజకీయాలు చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఈసారైనా గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో అరాచకాలు దౌర్జన్యాలు ఎక్కువైపోయాయని వైసీపీకి చరమగీతం పాడి టిడిపి,జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈసారి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే మన స్థలాలను సైతం తాకట్టు పెట్టే పరిస్థితి వస్తుందని ఆయన విమర్శించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ అనే కొత్త చట్టం ద్వారా స్థలాలను సైతం తాకట్టు పెట్టే స్థితికి వైసిపి ప్రభుత్వం దిగజారిందని ఎద్దేవా చేశారు. ఈసారి ఎలాగైనా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోకోడూరు చంద్రశేఖర్ రెడ్డి, కడివేటి సుధాకర్ రెడ్డి, మేనాటి శీనయ్య, పరుచూరి హరిబాబు, మేనాటి పరంధామయ్య,తిరువళ్ళూరు రామసుబ్బయ్య, మేనాటి విజయ్ కుమార్, సిద్ధవరపు సుస్మిత రెడ్డి, కోలగట్ల రమేష్,అలగల నరేష్, నెల్లటంబాక సీనయ్య, ఎల్లసిరి వెంకటేశ్వర్లు, మేనాటి ప్రసాద్, మేనాటి మనోజ్, మేనాటి నిరంజన్, మేనాటి సుబ్రహ్మణ్యం, ఉప్పల మదన్ తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి గూడూరు లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన వైసిపి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** తోటపల్లి గూడూరు మండల పరిధిలోని తోటపల్లి గూడూరు పంచాయతీలో వైసీపీ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేసి వైసీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగిపోతుందని అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని కాపాడిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నట్టుగా వైసీపీ మరలా అధికారంలోకి వస్తే రాష్ట్ర ఇంకా అభివృద్ధి చెందుతుందే కానీ ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు.చుక్కల భూములను సైతం రీ సర్వే ద్వారా ప్రజలకు పంచిపెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు నిమ్మగడ్డ ప్రసాద్ అనే వ్యక్తి ద్వారా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయించి వృద్ధులకు వితంతువులకు పెన్షన్ రాకుండా చేశారని దుయబట్టారు. చంద్రబాబు చేసిన తప్పుకి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారనిఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డికి అత్యంత భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం చిరంజీవి గౌడ్, అన్నం హరిబాబు, రాయపు వెంకటేశ్వర్లు, మన్నెం అభిరామ్, పల్లాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంగం లో దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి మేకపాటి కీర్తి రెడ్డి ఎన్నికల ప్రచారం



**సంగం(మేజర్ న్యూస్):**సంగం లో దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి మేకపాటి కీర్తి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామం లోని ఎస్సీ కాలనీ,శివాలయం సెంటర్,నిమ్మతోపు సెంటర్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి లను గెలిపించాలని కోరారు.ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డినీ మరలా ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ పద్మావతమ్మ,జెడ్పీటీసీ రావుల లక్ష్మి,వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి ,సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి,రావుల ప్రసాద్ గౌడ్,శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు, జయశంకర్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దుగ్గి అనీల్ ,వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ,పోలిశెట్టి ఆంజనేయులు,రామారావు , తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నెల్లూరు (మేజర్ న్యూస్)జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్న దృష్ట్యా కార్మికులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివిధ దుకాణాల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ఎండ తీవ్రతను బట్టి పనివేళలు నిర్ణయించాలని దుకాణాల నిర్వహకులకు సూచించారు. రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ సూచించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. హెల్త్ చెకప్ లు చేయిస్తూ కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. అత్యవసర ఐస్ ఫ్యాక్ లు, ఓ ఆర్ ఎస్, ఐ వి ఫ్లూయిడ్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్లు పని ప్రదేశాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయటకు రాకుండా ఉండాలన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు ఎండ తీవ్రతలో పనిచేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా సౌకర్యం కల్పించాలన్నారు. ఎప్పుడూ తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్లినప్పుడు తల తిరుగుట, వాంతులు, అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు కానీ, నిమ్మరసం గాని, కొబ్బరి నీరు కానీ తాగాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రాకపోతే శీతల వాతావరణం లో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీటిని తరచూ తీసుకోవాలన్నారు. బాలింతలు, చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదన్నారు. కార్మికులందరూ ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పనులు చేసుకోవాలని, ప్రజలందరూ కూడా అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

## ఎంత మందికి నిరుద్యోగభృతి ఇచ్చాడో చెప్పి ఓటు అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా

### మేయర్ స్రవంతి జయ వర్ధన్



నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)స్థానిక 30వ డివిజన్ లోని రామచంద్ర రెడ్డి నగర్ (తోట) ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ కూకాటి ప్రసాద్ మరియు 29వ డివిజన్ ఇంచార్జ్ సాయి రెడ్డి గార్లతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించిన నెల్లూరు నగర మేయర్ శ్రీమతి స్రవంతిజయవర్ధన్ గారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి గడపలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పై అశేషమైన స్పందన కనిపిస్తుంది అన్నారు.సంక్షేమ పథకాలు పొందిన వారు ప్రతి గడపలో ఉన్నారని తెలియజేశారు.చంద్రబాబు చెప్పే అబద్ధపు హామీలను నమ్మవద్దు అని అన్నారు.ఇలాగే 2014 ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో మూడు వేల రూపాయలు నిరుద్యోగభృతి ఇస్తామని హామీ ఇచ్చి తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంత మందికి ఇచ్చారు అని ప్రశ్నించారు.ఇలాంటి భూటకపు హామీలు ఇచ్చి మాట నిలబెట్టుకోలేని తెలుగు దేశం పార్టీ కన్నా మాట తప్పం మడమ తిప్పం అంటూ ఇచ్చిన హామీలను పూర్తి చేయడమే కాకుండా ఇవ్వనివి కూడా చేసి చూపించే మన ప్రియతమ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అని తెలియచేశారు.మళ్ళీ మనకు మంచి జరగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా,వేణుంబాక విజయసాయిరెడ్డి గారిని పార్లమెంటు సభ్యులుగా, ఆదాల ప్రభాకర్ రెడ్డి గారిని శాసన సభ్యులుగా గెలుపించుకోవాలని అన్నారు.ఈ క్రమంలో మీ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ కూకాటి ప్రసాద్ గారు,29వ డివిజన్ ఇంచార్జ్ సాయి రెడ్డి గారు, స్థానిక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి,హరి బాబు,సూరి తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య, వైద్య, ఆర్థిక రంగాలలో అభివృద్ధి జగనన్న లక్ష్యం

**25 ఏళ్ల రాజకీయ జీవితంలో**
**అభివృద్ధిని మాత్రమే కాంక్షించా**
**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**
**.... కలివెల పాలెం లో ఎన్నికల ప్రచారం**





నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్) పేద ప్రజలను విద్య, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి, వైద్య రంగంలో తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు అండగా ఉన్నారని, ఆరోగ్యశ్రీ పరిధిని 25 లక్షల రూపాయలు పెంచడం, ఆర్థికంగా అనేక సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడం వంటి ప్రయోజనకరమైన కార్యక్రమాలను అందించిన ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వమని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కలివేలపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇన్చార్జిగా ఉన్న సమయాల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆ విషయాన్ని స్థానిక గ్రామస్తులు గుర్తుంచుకోవాలన్నారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో కేవలం అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించాలని ఆదిశగానే అడుగులు వేయడం జరిగిందని, ఎటువంటి వివాదాలు, గొడవలు, దౌర్జన్యాలు, అవినీతి కార్యక్రమాలకు పాల్పడలేదని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను సర్వేపల్లి ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన కృష్ణపట్నం పోర్టును దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సంపూర్ణ సహకారంతో తీసుకురావడం జరిగిందని, తద్వారా ఎన్నో ఆయిల్ పరిశ్రమలు, ఇతర పరిశ్రమలో, ఏర్పాటు కావడంతో దాదాపు 30 వేల మందికి ఉద్యోగ ఉపాధి కలిగిందని, ఈ ప్రాంతమంతా అత్యధిక స్థాయిలో అభివృద్ధి చెందింది అంటే తాను వలనేనని, మన ప్రాంతాల విలువ పెరిగింది అన్న విషయాన్ని ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుదీర్ కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, కలివెలపాళ్లెం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు పార్లపల్లి మధుసూదన్ రెడ్డి, పార్లపల్లి వీర రాఘవరెడ్డి, పోతుల అజయ్ కుమార్ రెడ్డి, చిల్లకూరు సుబ్బరామి రెడ్డి, పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ

**- తొలిరోజే 2,22,917 స్లిప్పులు అందజేశాం.**
**- ఈనెల 8వ తేదీ వరకు పంపిణీ**
**ప్రారంభమైన ఇంటి వద్ద ఓటు ప్రక్రియ**
**వయోవృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే ఓటు**
**అన్ని అంశాల్లో రాజకీయపార్టీల**
**ప్రతినిధులు భాగస్వామ్యం కావాలి.**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్**



నెల్లూరు (మేజర్ న్యూస్)జిల్లావ్యాప్తంగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రారంభమైందని, తొలిరోజు శుక్రవారం 2,22,917 స్లిప్పులను అందించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కమాండ్ కంట్రోలు సెంటర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఓటరు స్లిప్పులను ప్రతి ఇంటికి బిఎల్వోలు, సూపర్వైజర్ల ద్వారా అందిస్తామన్నారు. అలాగే శుక్రవారం నుంచి 85 సంవత్సరములు పైబడిన వృద్ధులు, వికలాంగుల అనుమతి మేరకు వారి ఇంటి వద్దకే వెళ్లి అధికారులు ఓటు సేకరించే కార్యక్రమం కూడా ప్రారంభమైందని కలెక్టరు చెప్పారు. ఈవీఎంల కమిషనింగ్ కూడా చేపట్టామన్నారు. జిల్లాలో ఏప్రిల్ 25వ తేదీ నాటికి (జనరల్ ం ఎన్ఆర్ఐ ం సర్వీసు) మొత్తం ఓటర్లు 20,62,439మందిగా నమోద్కై ఉన్నారని, వీరిలో పురుషులు 10,08,792 మంది, మహిళలు 10,52,819, థర్డ్ జెండర్ 828 మంది ఉన్నట్లు కలెక్టరు చెప్పారు. మే 13 పోలింగ్ రోజున మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని, జిల్లా ఎన్నికల అధికారి నుంచి అనుమతి పొందాలని, సువిధ పోర్టల్ లో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పోలింగ్ కు 48 గంటల ముందు ఇతర జిల్లాల నుంచి వచ్చిన వ్యక్తులందరూ వెళ్లిపోవాలని, లాడ్జిలు, హెూటల్స్ లో విస్తృతంగా తనిఖీలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని అత్యంత పారదర్శకంగా చేపడుతున్నామని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లా యంత్రాంగం చేపడుతున్న అన్ని కార్యక్రమాల్లో రాజకీయపార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

ఈ సమావేశంలో డిఆర్వో లవన్న, టీడీపీ ప్రతినిధులు రసూల్, హరికృష్ణ, వైసీపీ నుంచి మురళీధర్రెడ్డి, కాంగ్రెస్ నుంచి బాల సుధాకర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మూడు పార్టీల కలయికతో ప్రజల్లో ఆశ చిగురించింది



**చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యం**

**టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్**

నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)మూడు పార్టీల కలయికతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో ఆశ చిగురించిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న కూటమి యొక్క అధినేతలు నెల్లూరుకి రావటం ఆనందంగా ఉందన్నారు. వ్యక్తిగత లాభాలు పక్కనపెట్టి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం టిడిపి, బిజెపి ,జనసేన ఏకమయ్యాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ప్రజలందరికీ తెలుసు కూటమి పార్టీలను అధికారంలోకి తెచ్చుకోవడం ఎంతో అవసరమన్నారు. రాజధాని లేని రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం. పబ్జీ ఆడుకున్నట్టు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల మనోభావాలతో ఆడుకున్నారని విమర్శించారు.

మూడు పార్టీల కలయికతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో ఆశ చిగురించిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం, జగన్మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు.యువత, వ్యాపారస్తులు, అన్నీ వర్గాల ప్రజలు కూటమి పార్టీలు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న అరాచకాలకు రాజకీయ నాయకులు సైతం కంపెనీలు మూసుకొని ఇతర రాష్ట్రాలకు వెళ్లిన పరిస్థితులు మనం చూశామన్నారు. సంక్షేమాన్ని అభివృద్ధిని సమాంతరంగా అమలుపరచగల ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వమవుతుందని, అది కూటమి ప్రభుత్వం మాత్రమేనన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శికోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సుందరరామి రెడ్డి, జనసేన నాయకులు , తదితరులు పాల్గొన్నారు.